# ధర్మసాధని.

ప్రతి శనివారము ప్రకటింపబడును.

ధర్మంచర । ధర్మాత్ పరం నాస్తి । ధర్మః సర్వేషాం భూతానాంమధు.

సంపుటము ౯. — బ్రాహ్మసాధనాశ్రమము. — సం॥ చందా రు ౩.

సంచిక ౫. — కాకినాడ:—ఫిబ్రవరి, ౧౧, ౧౯౨౨. — విడిసంచిక అ ౧.


## ఓమ్.

కలుషహరణా! నేను దురితాత్ముడను. నానావిధ అపచారముల చేసి దుఃఖనరకమున బడి కొట్టాడుచున్నాను. నా హృదయ వేదన తీరు నుపాయ మెద్ది? అపగతకల్మషుండనై నేను నీ పవిత్ర సన్నిధిని చేరు తెరువు చూపుము. బాహ్యనదీ స్నానముల తో నేను సంతుష్టి చెందజాలను. నీ ఆరాధనా ప్రార్థనము లనెడు తోయములలో జలకమాడిన గాని నేను పునీతుడ గాజాలను. నీవే నా గంగ, నా యమున. నీవే నా కృష్ణ, నా గోదావరి. దయానిధీ! నీదు అవ్యాజ కరుణారసము నొకింత నాపై చిలికి రక్షింపుము.

... ... ...

## విశ్రమస్థానము.

మనసా! నీకు విశ్రమస్థాన మెక్కడ? చూడుము. ఉన్నతములయిన వృక్షశాఖలపై కులాయముల నిర్మించుకొని పక్షులందు విశ్రమించుచున్నవి. అరణ్యములలో సంచరించు దుష్టమృగముల బారినుండి ఆ పొదరిండ్లలో సురక్షితములయి యున్నవి. నిర్భయముగా విశ్రాంతి ననుభవింపగల స్థాన మెద్దియైన నీకు లభించినదా? భీతిగొల్పు నీ సాంసారిక యాతనల నుండి తప్పించుకొని సుఖముగా నుండ నభిలషింతువేని కలదు, నీకొక్క సురక్షితస్థానము. అది యెద్దియన భగవంతుడే. అతని శరణ్యమును పొందుము. మనసా! మాటిమాటికిని నచటికి పొమ్ము. భయములు కలిగినపుడు అచటికి పొమ్ము. కార్యభారముచే విసువుగా నున్నపుడు అచటికి పొమ్ము. పని తొందరలు లేక ఉల్లాసముగా నున్నపుడు అచటికి పొమ్ము. ఆ విశ్రమస్థానమునకు తఱచుగా జనుట కలవాటు చేసికొమ్ము. బహుజనులు నీ చుట్టును మూగియున్నను గూడ నీవు నిరాటంకముగా అతని యొద్దకు పోగల్గియుండవలెను, జనులు శరీరము చుట్టును చేరగల్గుదురు. కాని నీ వ్యాపారమునకు అడ్డము కల్గింపజాలరు గదా! నీవు భగవత్సాన్నిధ్యమున నిలువవచ్చును. ఎన్నిపనులున్నను ఎన్ని విధాయక కృత్యములున్నను ననుచు ననుచు ఈ విశ్రాంతి స్థలమునకు బోనేర్చుకొనుము. ఈశ్వరుని తోడి ఈ ఏకాంతవాసము యొక్క ప్రయోజనమును నింతింతని వర్ణింప నలవిగాదు. ఈ విశ్రమస్థానమున చేరగలవని నీ చెంతకు నే భయములును, నే ప్రలోభనములును రాజాలవు.

... ... ...

జనులు స్నానమాడబోవు పవిత్ర యాత్రాస్థలములలో జలము తప్ప మఱి యేమియు లేదు. అవి నిష్ప్రయోజనమని నే నెఱుగుదును. వానిలో నేను స్నాన మాచరించితిని. విగ్రహములు నిర్జీవములు. అవి పలుకనేరవని నే నెఱుగుదును. ఏలయన నేను వానిని నెలుగెత్తి సంబోధించితిని. ఖురానును పురాణములును వట్టి మాటలని నేను చూచి గ్రహించితిని. ఇవి స్వానుభవమును బట్టి నే పల్కుచున్నాను. (భక్తి తప్ప) ఇతరములు వ్యర్థములు.

(కబీరు.)

పా. న.

---

ధూళిలోనున్న యీ జీవితంబు గొనుచు
నీదు దృష్టిని సర్వదా నుంచుమయ్య.
హస్తకమలంబు నందుంచి కొనుచు దాని
వెలుగు ముందర జూపింపు మందముగను.
మృత్యువని యెడు నీడలో దాచి మఱియు
రాత్రి యన నొప్పు పేటికలోన నుంచి
నీదు సొంపగు తారకావళిని జేర్పు.
తెల్లవారిన యంతనె నందముగను
పూజ సల్పెడి పుష్ప మంజరుల తోడ
కలసి నీ పాదముల జేరి వెలయునటుల.

(Rabindranath.)

ఇ. సు. కృ.

---

# కబీరుదాసు.

I

కబీరుదాసు సుప్రసిద్ధ భక్తాగ్రేసరుఁడు; కవీశ్వరుఁడు. భక్తి భరితములగు తన మధుర గీతావళిచే సర్వ జనుల హృదయములను రంజింప జేసిన మహానుభావుఁడు. జన్మస్థానము ఉత్తర హిందూస్థానమే యైనను ఈ భక్త వరేణ్యుని యశశ్చంద్రికలు యావద్భారత వర్షమునందును ప్రసరించి యున్నవి. ముఖ్యముగా మన తెలుగు దేశమునందు ఈ భక్త పుంగవుని నామ మెఱుంగనివారు లేరనియే చెప్ప నొప్పును. హరికథల మూలమున ఈ పుణ్య పురుషుని చరిత్రము సర్వత్ర సుపరిచిత మయినది. మహా పురుషుల యథార్థ జీవన చరిత్రమును నిర్ధారణ చేయుట దుస్సాధ్యము. అద్భుత కల్పనాకథ లనేకములు మహాత్ముల జనన మరణాదులను గూర్చి ప్రజలలో వ్యాపించి యుండును. కబీరుదాసు యొక్క జీవన వృత్తాంతమునకు గూడ నిట్టి స్థితియే సంభవించినది. తత్కారణముచే ఆ భక్త శిఖామణిని గన్న ధన్యులగు తల్లిదండ్రు లెట్టివారో మనము సుస్పష్టముగా గ్రహింపజాలకున్నాము. అయినను పేరును బట్టియే కబీరు ముసల్మాను సంప్రదాయమునకు చెందిన వాఁడని మనము తెలిసికొన నగును. అతఁడు సుమారు క్రీ. శ. 1440 సంవత్సరమున జన్మించెను. అతని జనకుఁడు నేతపనివలన జీవించువాఁడు. విఖ్యాత పుణ్య క్షేత్రమగు కాశీపురము వారి నివాస స్థలము. కబీరు చిన్నతనము నుండియు ఈశ్వరాయత్త చిత్తుఁడే. సవయస్కులగు హిందూ మహమ్మదీయ బాలకులతో గలిసి యాటలాడుకొనెడు సమయములందు గూడ అతఁడు నడుమ నడుమ "హరి, హరీ, రామ, రామ" యని భగవన్నామ స్మరణ చేయుచుండువాఁడు. అశిక్షితముగా తనకు లభించిన భక్తితో నాతఁడు సంతృప్తి జెందక సుజ్ఞాన సంపన్నుఁడగు గురువువద్ద జేరి ధర్మోపదేశమును బడయ వలెనని అతఁడు నిశ్చయించుకొనెను.

అక్కాలమున రామానందుఁడను నొక మహాయోగి వారణాసియందు వసియించి యుండెను. ఈ యోగీశ్వరుఁడు బహుశాస్త్ర పారంగతుఁడు; తత్త్వవిద్యా విశారదుఁడు. భక్తి పరాయణుఁడు. విశిష్టాద్వైత స్థాపకుఁడై వినుతి కెక్కిన శ్రీ రామానుజాచార్యుల వారి భక్తిమార్గము ననుసరించి మించినవాఁడు. తనకు గురువుగా నుండదగిన మహనీయుఁడీ రామానంద యోగియే యని కబీరు దాసునకు తోచెను. కాని ఈ యోగీంద్రునితో కబీరునకు సఖ్యము సమకూరు టెట్లు? రామానందుఁడు నిష్ఠావంతుఁడగు హిందూ యోగి. కబీరు తురక సాలెవాని కుమారుఁడు. అయినను తన కోర్కె నేదో విధమున నెరవేర్చుకొన వలయునని అతఁడు స్థిరపరచుకొనెను. ఒక యుపాయము నాలోచించెను. రామానంద యోగి ప్రతి దినమును వేకువజామున లేచి గంగానదికి వెళ్లి స్నానము చేయుచుండును. ఈ సంగతిని కనిపెట్టి కబీరు ఒకనాఁడు వెందలకడనే లేచి యోగీంద్రుఁడు స్నానమాడు ఘట్టమున గల సోపాన పంక్తిలోని ఒక సోపానముపై పరుండి యుండెను. రామానందుఁడు యథాప్రకారము ప్రాతఃకాలముననే మేల్కాంచి భాగీరథీ తీరమునకు జని మెల్ల మెల్లగా మెట్టు తరువాత మెట్టును దిగుచుండెను. కాని యా కనుచీకటిలో మనుష్యుఁడున్న సంగతిని గుర్తింపజాలక అతఁడు కబీరుపై కాలు వేసెను. ప్రమాదము కలిగునని వెంటనె గ్రహించి "రామ రామ" యని పశ్చాత్తాపతప్త హృదయముతో పల్కెను. అప్పుడు కబీరుదాసు "గురువర్యా! నమస్కారములు. రామనామ తారక మంత్రమును నాకు ఉపదేశించితిరి. నన్ను తమ శిష్యునిగా పరిగ్రహింప వలయు"నని వేడుకొనెను. కబీరుయొక్క ఆసక్తిని చూచి సంతోషించి రామానంద యోగి అతనిని తన పాత్రునిగ నంగీకరించెను. నాటినుండి కబీరు తాను రామానంద యోగి శిష్యుఁడనని చెప్పుకొన సాగెను. తా రచించిన కొన్ని గీతములలో గూడ నీ రామానంద గురువుయొక్క పేరును చెప్పి యుండెను.

సాధు పుంగవుఁడగు రామానందుని సహవాసముచే కబీరు ఈశ్వర తత్త్వ మహిమను విశేషముగా గ్రహించెను. శ్రీ రామానుజాచార్యులవారి బోధామృతమును చక్కగా గ్రోలిన వారు రామానంద యోగి. ఈ గురువరేణ్యుని మార్గమునే కబీరుదాసు గూడ నవలంబించెను. జగత్తుయొక్క సత్యత్వమును గణింపక జీవునియొక్క వ్యక్తిత్వమును పాటింపక బ్రహ్మ మొక్కటియే సత్యమనియు తద్భిన్నము మిథ్య

యొనియు చాటుచు తర్క విచారములకే ప్రాధాన్య మిచ్చి ప్రేమాను రాగములకు నెడమియ్యని అద్వైత సిద్ధాంతము రామానుజునకి సమ్మతము కాదయ్యెను. కేవలము చర్చలతో సిద్ధాంతములతో మనుష్యుడు సంతుష్టచిత్తుడు కాజాలడు. అతని హృదయము ప్రేమాస్పదుని కొరకు వెదకుచుండును. మానవుని ఈ వ్యాకులత్వమును గుర్తించియే దయామయాది లలిత గుణ సమన్వితమగు బ్రహ్మ స్వరూపమును రామానుజుడు వెల్లడించెను. రామానుజ సంప్రదాయము నందు పరబ్రహ్మము రామ కృష్ణాద్యవతారములతో విష్ణు రూపమున పూజింపబడు చున్నాడు. ఈ రామానందుడు రామభక్తుడు. కబీరుగూడ రామ భక్తుడే. కాని వీరి జప నామము రామనామమే యైనను వీరి రాముడు దేశకాలబద్ధుడైన రాముడు గాడు. ఇతడు సర్వాంతర్యామి యగు జగదాధి రాముడు, అందుచేతనే కదా కరీమ్ అన్నను రామ అన్నను నొక్కడే యని కబీరు కీర్తించియున్నాడు. కబీరు విశేష రూపమున ప్రయత్నించిన హిందూ మహమ్మదీయ మత సమన్వయమునకు రామానందుడే మూలహేతువు. రామానందయోగి ఉదార హృదయుడు. ఈతని కాలమునందే పారశీక తత్వజ్ఞులగు హాఫిజ్, సాది, జలాలుద్దీను రూమీ మున్నగు కవిచంద్రులు తమ హృద మధుర కవితా విశేషముచే జనుల డెందముల ఆనంద పరవశము చేయుచుండిరి. రామానందుడు ఈ మహమ్మదీయ భక్తుల భావములను హిందూ ధర్మముతో మేళవింప చేయవలెనని యత్నించెను. కబీరు తన మనోహర గీతములలో నీ సమన్వయమును ధారాళముగా గానించెను.

పా. న.

---

## కల్లు. (కీర్తన.)

[గరిమెళ్ల సత్యనారాయణగారు, బి. ఏ.]

కల్లు తాగి నీ యిల్లు నెల్ల గుల్ల చేయకు | నీ వళ్లు
రోగాలకెల్ల వడ్డికీయకురా॥ క॥

1 పిల్ల జల్లలను తెచ్చి వీధి పెట్టకు | ముసలి తల్లిదం
డ్రులను బట్టి తన్ని కొట్టకు॥ క॥

2 తుప్పిళ్లి శోభలను నీవు | తూలిపాడకు | బుద్ధి పల్లె
కాటగలిపి యవమాన మొందకు॥ క॥

3 కూటంబలి మాని సారా | కొట్టు కెళ్లకు ఇంట్లో
మాడే పిల్లలను మరపు నొందకు॥ క॥

4 మత్తెక్కి బుర్ర తిరిగి | మహిని కూలకు నీ బత్తె
మున్ను కూలియున్ను పారబోయకు॥ క॥

5 కూడికిన్ని గుడ్డకిన్ని కోడిపిల్లకి నీ వేడాది తెచ్చు
సొమ్ము కింత చాలదు॥ క॥

6 ఘోర పాప మనుచు దాని | కూడదన్నారు నీ గు
ణము, ధనము, మనము హాని కూలు నన్నా
రు॥ క॥

7 నీ దారిద్ర్య మెల్లయు | నద్దాన నున్నది సంసార
మది మానుకుంటె చక్కగుంటావి॥ క॥

8 పాపాల కెల్ల పుచ్చ | పాము వంటిదిరా నీవు బావు
కోవేరా నీకు శాపమదంట్రా॥ క॥

9 నీ తల్లియుక్కి కలుగు దాని త్రాగకుంటేను | నీవు
తాగుతుంటేను దాని దశ యికంతేను॥ క॥

10 పైకిరాను సిగ్గు | నీ పైకమెల్ల బొగ్గు | మహిమ
యెల్ల తగ్గు | నీ మాత కగున్న నెగ్గు॥ క॥

11 మానివేసి చూడు | అవ | మానమెల్ల మాను నీ
మహిమ ముందు రాను ఇక మరల కల్లు
వాడు॥ క॥

12 స్నానమాడి నేడు మన | స్వామిముందర కల్లు
మానుతా నటంచును ప్రమాణము చెయి
రా॥ క॥

13 గాంధిగారి యాజ్ఞ నీవు | గడవకుండురా జయ్
వందేమాతర మనుచు బలుకు చుండరా॥
కల్లుతాగి నీ యిల్లు గుల్ల చేయకు | నీవళ్లు
రోగాలకెల్ల వడ్డి కీయకురా॥

---

సత్యమేవజయతే

# ధర్మసాధని

శనివారము, ఫిబ్రవరి, ౧౮, ౧౯౨౨.

కీర్తిశేషులయిన

## కోపల్లె హనుమంతరావుగారు.

—o:++o++:o—

బందరు ఆంధ్రజాతీయ కళాశాలాధ్యక్షులు కోపల్లె హనుమంతరావుగారు ఈ నెల ౯వ తేది గురువారము మధ్యాహ్నము గం ౧౨–౧౫ నిమిషములకు పరమపదము నొందిరని వినుటకు మిగుల విచారించుచున్నాము. ధర్మకార్యము కొరకు ఆత్మసమర్పణము చేసికొని తమ విద్యాబుద్ధులను శక్తిసామర్థ్యములను అన్నియు దేశమునకయి ధారపోసిన యీ ధన్యచరితునికి ౪౩వ యేటనే యకాల మరణము సంప్రాప్తమయ్యెననువార్తను ఎవరు విషాదములేక సహనముతో స్వీకరింప నేర్తురు? మాకు వారితో కొంత పరిచయము కలదు. మేము వారితో అప్పుడప్పుడు కలిగియున్న సాంగత్యము, జరపిన సంభాషణములు అపూర్వము లయినవని భావించుచున్నాము. పెద్ద పరీక్షలందు తేరినవారైయైనను, గర్వమనునది వారియందు కాన్పించదు. అతి సామాన్యునివలె సరళహృదయముతో వారు మెలగుచుండుట వారి సౌజన్యము స్పష్టపరచుచుండెను. జాతీయ సంస్థలవిషయమై విధానముల విషయమై యోచింప ఆంధ్రుల మనస్సును మరల్చుటలో వారు చేసిన కృషి యాంధ్రులెన్నటికిని మరువజాలరు. వారు స్థాపించిన ఆంధ్రజాతీయ కళాశాల వారి కీర్తిని శాశ్వతముగ ఆంధ్రదేశమున నిలుపగలదు. ఆ ప్రతిష్ఠాపనమునకు ముఖ్యకారకులు వారు. దానికొరకై ఆరు లక్షల రూప్యములు సమకూర్చిన సేవకులు వారు. అందు కావలసిన యన్ని యేర్పాటుల నియమించిన అధ్యక్షులు వారు. అచ్చటి యుపాధ్యాయులకు విద్యార్థులకు ఎల్లరకును గురుప్రాయులైన మహనీయులు వారు. ఆంధ్రజాతీయ కళాశాల వారి హృదయమునుండి వెలువడి వారి హస్తములతో నిర్మాణము నొందెనన్న అతిశయోక్తి గాదు. వారు దానికి ప్రాణమువలె నుండి దాని యభివృద్ధి కింకెంతయో పాటుపడ నవకాశము కలిగి యుండి యకస్మాత్తుగ దాని సేవనుండి తొలగుట గొప్ప నష్టము. ౧౨ సంవత్సరములు ఏకదీక్షగ దానికొరకు కృషి సలిపి మరణసమయమునందును దానినె స్మరించుచు దాని పోషణమును గూర్చి మిత్రులను హెచ్చరించుచు వారు ప్రాణములు విడిచిరి. వారి యాకాంక్ష ప్రతి ఆంధ్రుని హృదయమున జొచ్చి వారాసించిన ప్రతిఫలమును బడసి పరిపూర్తి నొందగలదని విశ్వసించుచున్నాము. నేటి ఆంగ్లవిద్యావిధానము చాలవరకు మార్పు నొందిననె గాని జాతీయ జీవనము దేశమున నిల్చుటకు వీలు లేదనుట వాదాపుగ నెల్లరు అంగీకరించు నంశము. ప్రస్తుత విధానములో జాతీయ జీవనమును చంపునట్టి విషబీజములు కలవని మనము వెంటనె గమనించి వాని నణ్ణగించుటకు పూనవలసి యున్నది. హనుమంతరావుగారు జాతీయ విద్యావిధానమును నెలకొల్పుటకు చేసిన ప్రయత్నములు వ్యర్థముగ పోక తన్నిమిత్తమయిన కృషిని ఆంధ్రులలో పురిగొల్ప గలవని విశ్వసించుచున్నాము. ఈశ్వర ఘటనలు మరవగాహములు. విచారకారణముగ నున్నను వారి వియోగమును ఈశ్వర ప్రసాదముగ గైకొందుముగాక! అత్యంత త్యాగమును దేశీయులు నేడు చూపి దేశక్షేమమునకై పోరాడవలసి యుండుటచే, ఆ త్యాగశీలుని అకాలపు ఎడబాటు మూలమున గాని వారిలో వేదన కలిగి పలువురు త్యాగు లుద్భవిల్ల నేరరని ఈశ్వర సంకల్పమై యుండవచ్చును. హనుమంతరావుగారి యభిప్రాయములు ఒకరికి రుచించి యొకరికి రుచింపక పోవచ్చును గాని వారి ధర్మజీవన మాధుర్యము అందరికి రుచించును. వారివలె పరోపకార జీవనము గడపుటకు, యూవచ్ఛక్తితో దేశసేవ సలిపి చరితార్థులగుటకు ఆంధ్రులాసక్తి బడయుదురు గాక!

# మద్యపాన నిషేధము.

—౦:౦—

## బ్రిటిషు వారి నిరోధము.

గత సంచికయందు బ్రిటిషువారు హైదరాబాదు సంస్థానము యొక్క మద్యపాన నిషేధోద్యమమునకు నిరోధము గలిగించిరని పుస్సిఫుట్ జాన్సన్ గారు ట్రిబ్యూను పత్రికా విలేఖరికి తెలిపినటుల ప్రచురించితిమి. వారే స్వదేశ సంస్థానములను గూర్చి 31-12-21 తే॥గల "ది అమెరికను ఇస్యూ" అను పత్రికలో వ్రాయుచు హైదరాబాదునందు బ్రిటిషు నిరోధ మెటు లుండెనో యీ క్రింది విధమున వివరించినట్లు తెలియుచున్నది.

"హైదరాబాదు సంస్థానముగూడ మద్యపాన నిషేధపథము నవలంబించినది. భారత దేశములోని ప్రధాన సంస్థానములలో నిది యొకటి. ఈ సంస్థానమువారు హైదరాబాదు నగరములో మద్య దుకాణములన్నియు మూసివైచిరి. తమ రాజ్యమునందు తయారు జేయుదగు మద్య పరిమితిని గూడ నిర్ణయించిరి. గత వత్సరములందు తయారు జేయుబడు మద్యమునందు సగముకంటె నెక్కువ ఇకపై తయారు జేయరాదని ప్రకటింపబడెను. ఇది చాల తీవ్రమైన కార్యము. ఇందువలన విక్రయింపబడు మద్యముపై పన్ను హెచ్చును. అందుచే ప్రభుత్వాదాయము చాల హెచ్చెను. సంపూర్ణ నిరోధమునకిది ప్రథమ సోపానము. మద్యములపై ప్రభుత్వమునకు ప్రత్యేక అధికారము లగుటచే తయారుజేయు మద్యమునకు గూడ పరిమితి నేర్పరచిరి. హైదరాబాదు నైజాముగారి ప్రధాన మంత్రియగు సర్ ఆలి ఇమాముగారు ఈ యభివృద్ధికి మూల కారకులు. ఆలి ఇమాముగారు మంచి శక్తి యుక్తి సంపన్నులు. పై విధమున తమ ప్రభుత్వమునందు, 250 వేల జన సంఖ్య గల హైదరాబాదునందు మద్యపానము నణగద్రొక్క వీరు సమకట్టిరి.

ఆలి ఇమాముగారి కార్యమునకు ప్రయత్నింప ప్రారంభించుటయే వ్యవధిగ బ్రిటిషు అధికారుల నుండి చిక్కులు రా దటస్థించెను. సికిందరాబాదు పట్టణము సంపూర్ణముగ బ్రిటిషు ప్రభుత్వము క్రింద నుండెను. ఈ పట్టణము హైదరాబాదునకు 5 మైళ్ల దూరమున గలదు. ప్రధానమంత్రి ముఖ్యపట్టణము నందలి సారాయి దుకాణములు మూయించిన తోడనే పట్టణము వెలుపల తమ ప్రదేశమునందు బ్రిటిషువారు చాల దుకాణములను పెట్టించ ప్రారంభించిరి.

ప్రధానామాత్యుడు గావించిన పై కార్యము వలనను మరి యితర రాజకీయముల వలనను హైదరాబాదు పట్టణములోని ప్రధానామాత్యునకును వెలుపలనున్న బ్రిటిషు అధికారులకును జగడము ప్రారంభమాయెను. కొన్ని సందర్భముల వలన బ్రిటిషు అధికారులు గర్వోద్రేకులై ప్రధానామాత్యుని పనినుండి తొలగింపవలసినదనియు వారిస్థానే, బ్రిటిషువారి కనుకూలుడగు మరొకనిని నియమింపవలసినదనియు నైజాముగారిని కోరిరి. అంతట నైజాముగారు సర్. ఆలీగారిని పిలిచి పనినుండి తొలగించిరి. ఆలీగారు తమను 5 వత్సరముల వరకు ప్రధానమంత్రిగ నియమించిన కంట్రాక్టు పత్రమును గన్పరచి, తనను పనినుండి తొలగింప వీలులేదని నుడివెను. అంతట ఐదు వత్సరముల జీతము మొత్తమును ఆలీగారి కిచ్చి పనినుండి తొలగింపవలెనని బ్రిటిషు అధికారులు నైజాముగారికి సలహా నొసగిరి. తాము ఐదు వత్సరముల వరకు సేవ జేయుటకు నియమింపబడితిమనియు అందుచే నంతవరకును పని జేసినను గాని జీతముతో సంతృప్తి పడియుండననియు సర్. ఆలీగారు ప్రత్యుత్తర మిచ్చిరి. ఇందువలన నైజాముగారికి చాల చిక్కు దటస్థించెను. ఎందుచేతననగా, 5 మైళ్ల దూరమున తన ఖర్చుపై బ్రిటిషువారి యధీనమున నున్న పటాలములు గలవు. బ్రిటిషువారు చెప్పిన చొప్పున నైజాముగారు పనులు జేయుట వారి విధి. ఈ విధముగా, నగరము లోపల మద్యపాన నిషేధముతోను, నగరము వెలుపల బ్రిటిషువారి ప్రదేశమున క్రొత్త సారాయి దుకాణములతోను ఈ నాటకము సాగుచుండెను. హైదరాబాదు సంస్థానమునకు శాసన సభ గలదు. స్వతంత్ర తపాలాశాఖ గలదు. రెండు ప్రభుత్వ కలాశాలలు గలవు. 3556 పాఠశాలలు గలవు. 13374676 మంది జనాభా గలదు.'

---

# కాకినాడ బ్రాహ్మసమాజము.

—:o:—

## సాంఘికోపాసన.

ఆదివారము 12—2—22.

సాయంకాలము గం 4 లకు.

ఆచార్యుడు—శ్రీ కామరాజు హనుమంతరావుగారు.

కాకినాడ బ్రాహ్మసమాజ మిటీవల చాల నిరుత్సాహజనకమగు స్థితియందుండెడిది. వేరు వేరు కారణములచేత రెండు మూడు సంవత్సరములనుంచి సమాజమునకు దూరమునం దుండవలసి వచ్చిన సోదరు లనేకులయం దత్యద్భుతముగా ఒకే సమయమున సమాజమును తిరిగి చేరవలెననెడి అభిలాషను ఈశ్వర కారుణ్యముచే జనించెను. బ్రహ్మోత్సవమున గూడ ఈశ్వర స్పర్శను విశేషరూపమున అనుభవించి అమితోత్సాహమును బడయగలిగితిమి. ఈశ్వరాశీర్వాదముచే మన మిట్లు పొందిన నూతనోత్సాహమును పదిలపరచుకొని మన కాత్మబలమును ఆత్మానందమును యిచ్చు సాంఘికోపాసన యందు అందరు సభ్యులను ప్రతి వారమును ఆనందముతో పాల్గొందురని ఆహ్వానించుచున్నాను. సమాజ సభ్యులయ్యు కొందరు సంవత్సరమున కొక సారియైనను ఉపాసనకు రాక, తుదకు ఉత్సవ దినములలోనైనను మందిరమునకు రాకుండుట కడు శోచనీయము. ఇబ్బందు లనక, తొందరపడు లనక, అందరు సభ్యులును తమ కుటుంబములతో ఉపాసనలకు క్రమముగా వచ్చుచు తమ సభ్యత్వమును సార్థకము చేసికొందురని నమ్ముచున్నాను. మనము ఉపాసనలయందును, ధర్మసాధనయందును మనకు ఇంత అశ్రద్ధ నిరసనభావము చూపిన, తోడివారలయం దెంత మాత్రమును ధర్మోత్సాహమును మనము పురికొల్పజాలము. ఈశ్వరుడు మన కందరకు శ్రద్ధను ప్రసాదించు గాక! సమాజమున చేరదలచిన ఇతరమిత్రులు గూడ చేరి తమ తోడ్పాటువలన ఈ నూతనోత్సాహమును ఇనుమడింప చేతురని నమ్ముచున్నాను.

పెదాడ రామస్వామి,
సంయుక్త కార్యదర్శి

—

## బరంపురము.

గత నెల తే 30 దీని రావుబహదూర్ పాకల గోపాలరావు పాత్రులుగారి ఆద్యశ్రాద్ధ దివస సందర్భమున బ్రహ్మోపాసన జరుపబడెను. ఆచార్యులు శ్రీయుత నాభి జగన్నాధరావుగారు. తత్సందర్భమున పాత్రులుగారి ప్రియపుత్రులగు నారాయణస్వామిగారు బ్రహ్మపుర బ్రాహ్మసమాజమునకు రు ౫౦ లు, యీపురిపాలెం సమాజమునకు రు ౫౦ లు విరాళ మొసగెనని తెలుపుట కెంతయో సంతసించుచున్నాడను. నాటి సాయంకాలము సుమారు ౧౦౦౦ మంది బిచ్చగాండ్రకు అన్నదానము గావించిరి. పాత్రులుగారి ఆత్మకు యీశ్వరుడు శాంతి నొసంగి వారి కుటుంబమును ఆశీర్వదించును గాక.

యం. సన్నయ్య.

—

# లేఖలు.

—

## కీర్తిశేషులయిన కో. హనుమంతరావు పంతులుగారు.

బందరు ఆంధ్రజాతీయ కళాశాల అధ్యక్షులగు కోపల్లె హనుమంతరావు పంతులుగారు రెండు నెలలనుండి వ్యాధితులై 42 సంవత్సరముల పిన్న వయస్సున యీ నెల 2 వ తారీఖున మధ్యాహ్నం 1 గంటకు పరలోకప్రాప్తులైరి.

భో. పట్టాభిసీతారామయ్య.

—

## విజ్ఞాన చంద్రికా పరిషత్పరీక్ష.

1922 సం|| పఠనీయ గ్రంధములు.

సాహిత్యము:—

1. ఆంధ్రమహాభారతము. ఆదిపర్వము, ప్రథమాశ్వాసము పూర్తిగ.
2. కర్ణసామ్రాజ్యము. చిలుకూరి వీరభద్రరావుగారి ప్రణీతము.

చరిత్రము:—

1. ఆంధ్రుల చరిత్రము, మధ్యమయుగము మొదటి ఏడు ప్రకరణములు (1—232 పుటలు) చిలుకూరి వీరభద్రరావుగారు గ్రంథకర్త.
2. శివాజీ చరిత్రము. 1914 సం|| పునర్ముద్రిత ప్రతి (గ్రంధకర్త. కే. వి. లక్ష్మణరావు పంతులుగారు ఎం. ఏ.)

శాస్త్రము:—

1. అర్థశాస్త్రము మొదటిభాగము. మొదటి పదమూడు ప్రకరణములు (1—217 పుటలు. కట్టమంచి రామలింగారెడ్డిగారు ఎం. ఏ.)
2. అంటు వ్యాధులు. (ఆచంట లక్ష్మీపతిగారు బి. ఏ. ఎం. బి. సి. ఎం.)

సరా:—తక్కిన వివరములకు డాక్టర్ ఆచంట లక్ష్మీపతిగారు బి. ఏ. ఎం. బి. సి. ఎం. మేనేజర్ విజ్ఞాన చంద్రికా పరిషత్తు, మౌంటురోడ్డు, పోస్టు, మదరాసు. అను చిరునామాకు వ్రాసికొనవలెను.

—

# ధర్మసాధని.


పత్రికటన పద్ధతి.

| | 1 సంll | ½ సంll | ¼ సంll |
|---|---|---|---|
| 1 కాలము. | రు. 60 | రు. 40 | రు. 24 |
| ½ ,, | ,, 40 | ,, 24 | ,, 16 |
| ¼ ,, | ,, 24 | ,, 16 | ,, 12 |

ప్రకటన ద్రవ్యము ముందుగానె చెల్లింపవలెను.

## అద్భుత భవిష్యత్ ఫలదర్శిని అను

ఆశ్చర్యకరమైన పుస్తకము:—ఇట్టిది యిందువరకెన్నడును ప్రకటన చేయబడలేదు. ఈపుస్తకము ప్రతి మనుజునకును ప్రతి దినమును మిక్కిలి యుపయోగకరము. తరతరములనుండి వచ్చుచున్న జ్యోతిష్కుల యొక్కయు, యోగీశ్వరుల యొక్కయు అనుభవ జ్ఞానముతో నిండియున్నది ఈపుస్తకము చూచుకొనుటకు జాతకము, గాని పుట్టిన తేది నక్షత్రము మొదలగునవి ఏమియు అవసరము లేదు. ఈపుస్తకము ప్రతివారికిని తెలిసెలాగున సులభమైన తెలుగులో వ్రాయబడినది. ఇది మిక్కిలి గొప్ప సర్టిఫికేటులను పొందినది. దీని వెల రు 1—0—0. మైసూరు దేశములో చేరిన తుమకూరు జిల్లా డిస్ట్రిక్టు మేజిస్ట్రేటు గారగు ఏ. ఎస్. సిన్హా గారు యిట్లు వ్రాయుచున్నారు. ,, నుండునతి ఏమగునో తెలుసుకొను గోరువారందరికి యీభవిష్యత్ ఫలదర్శిని చాలా యుపయోగకరము ” పుస్తకములు గోరువారు యీదిగువ చిరునామాకు వ్రాయవలెయును—తాతాజ్యోతిష విద్యాలయము, కోటిపురం, విశాఖపట్నం జిల్లా.




## P. SUBBAROY.

**Ayurvedic Pharmacy,**

*Sri Venkatesa Perumal koil Sannithy,*

TANJORE.

## పి. సుబ్బరాయి.

ఆయుర్వేద ఔషధశాల,

శ్రీవెంకటేశ పెరుమాళ్ళు సన్నిధి, తంజావూరు.

18. కంఠశుద్ధిమాత్రలు:—ఈమాత్రలను మాయొక్క నిర్దేశ ప్రకారం వుపయోగించిన యెడల గొంతుకట్టు, గొంతుకమ్మ కొనియుండునది పోగొట్టును. బహు ఆనందముగా పాడుటకు తగుమయిన ధ్వని నిచ్చును. సంగీత విద్వాంసులకున్ను, ప్రసంగము చేయువారలకున్ను, బడి ఉపాధ్యాయులకున్ను యిదిపక అద్భుతమయిన ఔషధము. యెంత పాడినను, ప్రసంగము చేసినను, ధ్వని మార్చకియుండును. సీసా 1 కి అ ౨, 1 మొదలు 6 సీసాలవరకు పంపుటకు వి. పి. శెలవు అణాలు 8 ప్రత్యేకము.

19. సుగంధ స్నానపొడి:—ఈవాసన పొడిని ప్రతిదినము దేహమునకు చరిమి స్నానము చేసినయెడల దేహమునకు సుగంధ పరిమళమును యిచ్చుటయే గాక దురదవల్ల గోకడం, మూగగజ్జి, దేహము కంపుకొట్టుట, చేమలు, కాళ్లు, మంటలు, మేహపుష్పము వల్ల కరపాణి, తలనొప్పి, మేహతీట, యింకను అనేక విషముల యిన వ్యాధులను పోగొట్టి శరీరమును బంగారులాగున చేయును. మంచి వాసననున్ను, లక్ష్మీకరమున్ను, ఆరోగ్యమును కలుగును. చేతిబిడ్డలకు కూడా వుపయోగించవచ్చును. వెల డబ్బి 1 కి అణాలు 8, వి. పి. శెలవు అణాలు 8 ప్రత్యేకము.

### బొల్లికి మందు.

పైన పూయవలసినది. ఒక వారము వాడిన తప్పక గుణమిచ్చును. మంటయుండదు. మెల్లగా పనిచేయును. అన్ని తత్వములకు సరిపడును. ఒక సీసా ఖరీదు రు 2—0—0. 1 మొదలు 3 సీసాలవరకు వి. పి. చార్జి 8 అణాలు అధికము. మావద్ద దొరకు ఆయుర్వేద ఔషధముల యొక్క కేటలాగు కోరువారికి ఉచితముగా పంపబడును.

గాంధి మహాత్ముని ప్రతిమగల

అందమైన 1922 క్యాలండరు

క్యాలండరు 1 కి వి. పి. ఖర్చులు సహా 0-6-0

మొత్తముగా కొనువారలకు ధర తగ్గించి యివ్వబడును.

| తామర తైలము | పండ్లపొడి | మోహినీ తైలము |
|---|---|---|
| డబ్బి 1 కి, 0-6-0 | డబ్బి 1 కి, 0-2-0 | సీసా 1 కి, 0-12-0 |

అమృతాంజనము

అన్ని నొప్పులకు దివ్యామృతము.

దగ్గు, శైత్యము, పడిశము, రొమ్ము పడిశము, తలనొప్పి, వాయువు నొప్పులు, పోట్లు, బెణుకులు, బిళలు, మొదలగు నొప్పులకు దివ్యామృతము.

చక్కని డబ్బీతో సహా వెల రూ. 0-10-0. డజను 1 కి రూ. 6-0-0 పోస్టు ఖర్చులు వేఱు.

అమృతాంజనము డిపో,

౧౦౯, ఫేరిరోడ్డు, ఫోర్టు, బొంబాయి, ౬, తంబుశెట్టివీధి, మదాసు.

వైద్యరత్న పండిత డి. గోపాలాచార్యులు

అమృతామలక తైలము.

శిరస్సును కండ్లను సర్వదా కాపాడును. అన్నివిధ శిరోరోగములను బోగొట్టును. పార్శ్వనొప్పులను దూరము జేయును. కంతినొప్పులను నిర్మూలము జేయును. పీనసరోగముల రానివ్వదు. మెదడును బలము కలుగ జేయును. కర్ణరోగములను నశింపజేయును. కండ్లకు చలువజేయును. అపస్మారముల దూరము జేయును. పలనగములను బలమునిచ్చును. నేత్రరోగములకు హితము. బూర్చులను బోగొట్టును. తల చుండును బోనణచును. వెంట్రుకలను నెరియకుండ జేయును. వెంట్రుకలను పట్టుకుంచవలె బెంచును. నెరసిన వెంట్రుకలను నలుపుజేయును. యోచన జేయువారికి మిక్కిలి హితకరము. మాడుపోట్లను నిర్మూలము జేయును. విద్యార్థులకు సర్వదా హితము. చర్మరోగులకు మంచిజేయును. తలమంటలను మాన్పును అధికనిద్రను తగ్గించును. నిద్రలేమిని బోగొట్టును. దీని గుణములు అనుభవజ్ఞులకు దెలుసును.

వెల బుడ్డి 1-కి రూ 1-0-0. ప్యాకింగు పోస్టేజి ప్రత్యేకము. క్యాటలాగు ఉచితము.

లెంతి విలాసము. పండిత్ మదరాసు.

ఆయుర్వేదాశ్రమం, 41, ఆచార్యప్ప వీధి, జి. టి. మదరాసు.


AHMUN DEL 13 FEB 22 6 - A.M


Reg. No. M. 1094.

The Dharma Sadhani, Cocanada.

Printed & Published at the Dharma Sadhani Press Cocanada, by the Editor, K. Hanumanta Rao.


To M. R. Ry. V. P. Rs. As.

16 Jayanti Gaganna garu B. A., L. T.,
Head Master, V. H. School,
Rajahmundry.

